# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 27-08-2025 పేజీలు : 9


వరంగల్: ఆది దేవుడు... సర్వ విఘ్నాలను తొలగించే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి భక్తులు ఏర్పాట్లు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా గణేష్ ఉత్సవాల సందడి మొదలైంది. తొలిపూజలు అందుకునే గణపయ్యను కొలువుదీ రేలా సర్వాంగ సుందరంగా మండపాలను సిద్ధం చేశారు. పట్టణాల నుంచి పల్లెల వరకు.. చౌరస్తాల నుంచి గల్లీల వరకు తొమ్మిది రోజుల పాటు వినాయక సంబురాలతో భక్తులు తన్మయత్వం చెందనున్నారు. బుధవారం ప్రారంభమయ్యే వినాయక సందడికి పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ముందుకు రావడంతో అశావహుల సహకారంతో మరింత జోరుగా, ఉత్సాహంగా యువకులు వేడుకలు జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. నిర్వాహకులు ఉత్సవాల కోసం ఖరీదైన మండపాలు, భారీ విగ్రహాలను ప్రతిష్టించడానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. విఘ్నాలు తొలగించే వాడిగా ఏ పని మొదలు పెట్టినా విఘ్నేశ్వరున్ని ధ్యానించడంతోనే మొదలయ్యే సంప్రదా యం భూలోకంలేనే కాదు.. దేవలోకంలోనూ ఉంది. వేదాలకు అది స్వరూపమైన ఓంకార రూపమే గణపతిగా భావిస్తారు. పంచభూతాలకు సంకేతంగా వినాయకుడు పూజలు అందుకుం టాడు. దక్షిణాయానంలో తొలి పండుగగా వినాయక చవితిని అన్ని కులాలు, ఉత్సవాలను జరుపుకుంటారు. జిల్లా వ్యాప్తంగా లంబోధరుడికి స్వాగతం పలకడానికి, ఘనంగా ఉత్సవాలు నిర్వహించడానికి బొజ్జ గణపయ్య ఖర్చు భారీగానే ఉంది. జిల్లాలో దాదాపు ఐదు వేల భారీ విగ్రహాలను ప్రతిష్టించ నున్నారు. ఇందుకోసం రూ.10 కోట్ల పైగానే నిర్వాహకులు ఖర్చు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడల్లోనే 3 వేల విగ్రహాల వరకు ప్రతిష్టిస్తే, ప్రతి గ్రామంలో ఐదు నుంచి పది వరకు ప్రతిష్టిస్తారు. విగ్రహాల కోసం సంఘాలు రూ.45వేల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. మండపాల కోసం అదనపు ఖర్చు కూడా ఉంటుంది. మహారాష్ట్ర, నాందేడ్‌తో పాటు హైదరాబాద్, ప్రాంతాల నుంచి విగ్రహాలను తీసుకవస్తున్నారు. మట్టి విగ్రహాలను కూడా ఏర్పాటుకు పూనుకున్నారు. ఈసారి 10 శాతం వరకు ధరలు కూడా పెరిగాయి. ఇళ్లలో పూజలు నిర్వహించుకోవడానికి చిన్న విగ్రహాల అమ్మకాలు కూడా మార్కెట్‌లో మొదలయ్యాయి.

మిగతా 9లో...

# రావయ్యా.. గణపయ్యా..

## నేడు వినాయక చవితి






# పరకాల ఇందిరా మహిళ డైరీ

మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతోనే డైరీ ఏర్పాటుకు కృషి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

హన్మకొండ జిల్లా ప్రజా జ్యోతి , ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) : మంగళవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని బాలవికాస కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పరకాల ఇందిరా మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యంతో దామెర లో నూతనంగా ఏర్పాటు చేయనున్న పరకాల ఇందిరా మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ డైరీ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.

మిగతా 7లో...

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి
- పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి
- అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు

మిగతా 3లో...



## దేవస్థాన ఆవరణలో షాపుల నిర్వహణకు టెండర్లు.



**కాళేశ్వరం. ఆగస్టు 26,ప్రజాజ్యోతి:** పవిత్ర పుణ్యక్షేత్రంమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో వివిధ షాపులనిర్వాహణ లైసెన్సు హక్కులు పొందుటకు ఇ -టెండర్ మరియు సిల్డ్ టెండర్, బహిరంగ వేలము 4టెండర్ల కు మూడవసారి దేవస్థాన కార్యాలయం లో ఈవో ఎస్ మహేష్ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. స్వీట్ హౌస్ నిర్వహించుటకు 3,40,000, పూలు పండ్లు పూలదండలు అమ్ముకొనుటకు తొమ్మిది లక్షలు, సులబ్ కాంప్లెక్స్ 70,100, భక్తుల ఫోటోలు తీసుకొనుటకు లక్ష ఇరవై వేల హెచ్చు పాటలు వచ్చినట్లు ఈవో మహేష్ తెలిపారు, మంగళవారం నిర్వహించిన టెండర్ల ద్వారా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానానికి 14 లక్షల 30 వేల ఒక 100. ఆదాయం సమకూర్చినట్లు ఈవో తెలిపారు, టెండర్లకు పర్యవేక్షణ అధికారిగా నందనం కవిత, పలువురు టెండర్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**వరంగల్ సిటీ, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** శాంతి సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఇస్లామియా కాలేజ్ ఆవరణలో మంగళవారం జంక్ ఫుడ్ మరియు రోడ్ సేఫ్టీ అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపుగా 60 పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. కాగా గీసుగొండ మండలం ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అనన్య జంక్ ఫుడ్ విభాగంలో మొదటి బహుమతి మరియు సాదియా టస్కిన్ హిందీ విభాగంలోనూ మొదటి బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ధర్మారం ఉన్నత పాఠశాల నుండి మహమ్మద్ నజీరుద్దీన్ పర్యవేక్షణలో పిల్లలు ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి స్థానం పొందిన విద్యార్థినులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్ కుమారస్వామి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించడం తెలిపారు.

## మట్టి వినాయకులనే ప్రతిష్టిద్దాం

**- ప్రజలకు శామంతుల శ్రీనివాస్ పిలుపు**

**వరంగల్ సిటీ, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలు అందరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని శివనగర్ 34వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, భావి తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్, మురళి, రంజిత్, మహిళా నాయకులు రావుల విజయ రాంచందర్, కొర్రపాటి రాధిక, కృష్ణకుమారి, రాజు రమేష్, అశోక్ , లక్ష్మి, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## సికెఎం కళాశాలలో పర్యావరణహిత గణపతి విగ్రహాలపై అవగాహన




**వరంగల్ సిటీ, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేటలో గల సికెఎం ప్రభుత్వ కళాశాల ఎన్సిసి క్యాడెట్లు మట్టి గణపతి విగ్రహాలను తయారుచేసి పంపిణీ చేశారు. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి మాట్లాడుతూ గణపతి మట్టి విగ్రహాల స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ వర్ణాలతో తయారుచేసిన విగ్రహాలు వినియోగించడం వలన పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతోందని ఈ విగ్రహాలు నీటిలో కరిగే లక్షణం లేనందున చెరువులు, నదులు కాలుష్యానికి గురై జలజీవులు నష్టపోతున్నాయని, నీటి నాణ్యత తగ్గిపోతుందని అన్నారు. కావున ప్రతిఒక్కరూ పర్యావరణహితమైన గణేష్ విగ్రహాలు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎల్ వి వరప్రసాద్, డాక్టర్ విజయ పాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, లైబ్రరీ అనిల్, ఆయేషా, సూపర్ ఇండెంట్ శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్, పాషా, గెస్ట్ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది ఎన్సిసి క్యాడేట్లు పాల్గొనడం జరిగింది.

## లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో మట్టి గణపతుల పంపిణీ



**వరంగల్ సిటీ, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త, లయన్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే మొక్కలు, ఆకులతో వినాయక చవితి జరుపుకోవాలని, పాశ్చాత్త దేశాలలో మితిమీరిన ఆనందం కోసం రసాయన పూరితమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేస్తున్న వినాయక విగ్రహాలను పూజిస్తూ చెరువులలో నిమజ్జనం చేయకూడదని, అలా చేయడం వలన చెరువులలో ఉండే చేపలు, క్రిమి కీటకాలు ప్రాణహానికి గురవుతున్నాయని అన్నారు. అంతే కాకుండా చెరువు నీరు కలుషితమైపోయి పశుపక్షాదులు కూడా కలుషితమైన నీటిని త్రాగి ప్రాణాలు కోల్పోతున్నాయి. విషపూరితమైన ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడకుండా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజించాలని అన్నారు. ప్రతి సంవత్సరం 400 విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం కంప్యూటర్స్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, భాజపా జిల్లా నాయకులు, కాలనీల అధ్యక్షులు కర్నే రవీందర్, మిల్స్ కాలనీ సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్, పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు సాలెహ, పూర్ణిమ, తులసి, సాయికృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై తాసిల్దార్ కి వినతి పత్రం



**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట //** బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు ధరవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మోసిన్ ముస్తఫా లకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు రాజు నాయక్ మాట్లాడుతూ .. మండల కేంద్రంలో ప్రాథమిక సమస్య మంచి నీటి సమస్య అండర్ డ్రైనేజీ కాల్వలు సరిగా లేకపోవడం వలన మురికి కాలువలతో మరియు చెత్త చెదారం తోటి దోమలు ఎక్కువై ప్రజలు రోగాలకు లోనుకావడం కుక్కల , కోతుల బెడదతో,ప్రజలు తీవ్ర ఇబ్బందులను గురవుతున్నారని అన్నారు.రోజు రోజుకి ప్రభుత్వ ఆసుపత్రులలో కోతులు కరిచి వ్యాక్సిన్ వేసుకునే వారి సంఖ్య పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీలలో పాలన కుంటిపడిందని పంచాయతీ సెక్రటరీలు తమ సొంత డబ్బులతో గ్రామాలలో పనులు చేయిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా మేలుకొని ప్రజలకు అందుబాటులో పరిపాలకులు ఉండేలా స్థానిక సంస్థ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నర్మేట మండల ప్రధాన కార్యదర్శులు చెవుల రాజు, జంగిటి నాగేశ్వర్, ధరావత్ వినోద్, మండల ఉపాధ్యక్షులు రాజబోయిన జహంగీర్, మెతుకు సిద్దులు, సీనియర్ నాయకులు పాతూరి నారాయణరెడ్డి, మైసయ్య మరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



**కాళేశ్వరం, ఆగస్టు 26. ప్రజా జ్యోతి:** గణపతి నవరాత్రుల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం దేవస్థానం ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్ మహేష్ పంపిణీ చేశారు, పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఉదయం 10:30 కు గణపతి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి
- పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి
- అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు





**వరంగల్ సిటీ,ఆగస్టు26(ప్రజాజ్యోతి):** ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులో అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ (మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంజిఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ఆర్సి ద్వారానే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షనే దేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఓపిలో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటుచేసిన 20 ఫిర్యాదుల పెట్టెలలో పేషేంట్లు వేసిన ఫిర్యాదులను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటి గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధితపై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని వర్క్ షాప్ ప్రాంతంలో ప్రైవేట్ దుకాణాల వెండింగ్ జోన్ ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. క్యాజువాలిటీకు అత్యవసరంగా పేషెంట్లకు తీసుకురావడానికి, తిరిగి వెళ్ళుటకు ఒకే దారి ఉన్నందున ప్రత్యామ్నాయంగా క్యాజువాలిటీ ముందు భాగంలో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల వల్ల క్యాజువాలిటీకు వచ్చే రహదారిపై గుంతలను పరిశీలించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై సానుభూతి ఉన్నట్లు నటిస్తున్న పెద్ది: కాంగ్రెస్ నాయకులు



**నెక్కొండ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే యూరియా కొరతపై ఆందోళన చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కోసం క్యూలైన్లలో నిలబడి రైతులు ప్రాణాలు కోల్పోయినప్పుడు పెద్దికి ఈ సానుభూతి ఎక్కడికి పోయిందని వారు ప్రశ్నించారు. ఈరోజు నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.యూరియా కొరత అనేది దేశవ్యాప్తంగా ఉన్నా, కేవలం నర్సంపేటలోనే ధర్నాలు చేయడం ఆయన ఆరాటాన్ని చూపిస్తోందని అన్నారు. గతంలో యూరియా కోసం రైతు చనిపోతే, అప్పటి బీఆర్ఎస్ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన హేళన వ్యాఖ్యలు పెద్దికి గుర్తులేవా అని నిలదీశారు.అభివృద్ధిపై ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని, సుదర్శన్ రెడ్డి తన హయాంలో నిధులను కూడా ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు కడుతుంటే జీర్ణించుకోలేక ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఇలాగే వ్యవహరిస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, లైసెట్టి వినయ్, నెక్కొండ తండా కాంగ్రెస్ నాయకులు భానోత్ శ్రీకాంత్, చాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ లను తండావాసులకు పంపిణీ

**-శివాని ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి**



**రాయపర్తి ,ఆగస్టు 26, ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో సుమారు 50 మంది ఐ కె పి సీ. ఏ లకు, మంగళవారం బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ???? హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేసిన మాజీ టీ పీ సీ సీ కార్యదర్శి,బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్బిల్లా సుధీర్ రెడ్డి .వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,గుబ్బడి తండాలో పర్యటించీ,తండావాసుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి వెళ్లి పరిష్కరిస్తానని తెలిపి వారికీ బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ???? హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేసిన మాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మను బిల్లా సుధీర్ రెడ్డి అనంతరంరాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 80 మంది అంగన్వాడీ టీచర్లకు బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేసినారూ.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డీ. మాట్లాడుతూపేదవారికి ఏదో ఒక విధంగా సహాయం అనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మీ మీ తండాల్లో ఏ సమస్యలో ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి సహకరిస్తానానీ అని తెలిపారు, రానున్న స్థానిక సంస్థల్లో గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,ఎండీ నయీమ్,కిషన్ నాయక్,యాకుబ్ నాయక్,విజయ్ నాయక్,బద్రు నాయక్,వీరన్న, వెంకటేష్ నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా రంగం లో కి పోయి పెద్ద సినిమా తీసిన అక్కల్ చెడ చెందిన యువకుడు



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన దేవరాజ్ అనే యువకుడు కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కి పోయి సినీ రంగం లోకి ప్రవేశం చేసాడు. చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్ చేస్తూ సినీ ప్రేక్షకులకు మంచి చిత్రం అందించాలనే తపన తో దర్శకుడు గా ఈ అమ్మాయిలంతా ఇంతేనా అనే సినిమా తీసాడు. దర్శకత్వంలో తనకు ఉన్న ప్రేమ తో ఈ సినిమా ని రూపొ%శీ%దించాడు.బాస్విక్ రెడ్డి ఆర్ట్ క్రియేషన్స్, డిఆర్ ప్రొడక్షన్స్ పై ఈ సినిమా త్వరలో రాబోతుంది.ఈ సందర్బంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్ల రెడ్డి మరియు మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ల తో ఈ సినిమా పోస్టర్ ని ఆవిష్కరించారు.కథ, స్క్రీన్ ప్లే,దర్శకుడు దేవరాజ్ మాట్లాడుతూ త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అని హీరో డి రాజు, విజయ్ హీరోయిన్ కావ్య ఇతర నటులతో ఈ సినిమా ని రూపొందిచాము అని ప్రేక్షకులు ఈ సినిమా అందరించాలాని కోరాడు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండల పర్యటన

**లింగాల గణపురం ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):-**
మండలంలో వివిధ గ్రామాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలోనియోజకవర్గ ప్రజలకు సాగు నీటిపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చానని, దానికి అనుగుణంగానే ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అనేక సార్లు నీటి పారుదల శాఖ అధికారులతో దేవాదుల ప్రాజెక్టుపై సమీక్షా సమావేశాలు నిర్వహించానని తెలిపారు. దేవాదుల ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లక్షా 20వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని దానికి చేపట్టాల్సిన పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు 150కోట్లు మంజూరు చేయించానని అన్నారు. ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు ఆ కాలువ ద్వారానే నవాబ్ పేట రిజర్వాయర్ కు నీళ్లు తీసుకురాగాలిగమని వెల్లడించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా లింగాల ఘనపూర్ మండలం లోని కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, లింగాల ఘనపూర్, నెలపోగుల, కొత్తపల్లి, వడిచర్ల, నెల్లుట్ల గ్రామాలలో 2కోట్ల 75లక్షలతో ఎస్సి కాలనీలలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు.అలాగే అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద 38వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలలో 18వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. మొట్టమొదటి సారిగా జీడికల్ దేవస్థానం చెరువుకు గోదావరి జలాలు తీసుకు వచ్చానని అన్నారు. గండి రామారం కుడి కాలువ ద్వారా 5వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు 26కోట్లతో చేపట్టిన పనులు పూర్తి అయ్యాయని ఈ నెల 29 లేదా 30న లిఫ్ట్ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్యాకేజీ 6 ఫెజ్ 3 ద్వారా నాలుగు నియోజకవర్గాలలో 80వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని దీనిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 1015కోట్ల తో ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే మంజూరు వస్తుందని వివరించారు. ఏడాదిలోపు ఈ పనులన్నీ పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని దేవాదులకు 4వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఈ రోజు 6లక్షల



ఎకరాలకు సాగు నీరు అందేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో, ఉత్తమ్ కుమార్ రెడ్డిల సహకారంతో అన్ని పనులకు మంజూరు తీసుకువచ్చానని త్వరలోనే పనులన్నీ పూర్తి చేస్తానని తెలిపారు. వారంరోజులలో నవాబ్ పేట రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేస్తామని రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏది ఏమైనా రైతుల పంట పొలాలను కాపాడే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. మండలంలోని 14గ్రామాలలోని ఎస్సి కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి 2కోట్ల 75లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ఈ రోజు పనులకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని తెలిపారు. నెల రోజుల్లో పనులన్నీ పూర్తి చేసుకొని ప్రారంభించుకుందామని అన్నారు. నియోజకవర్గానికి ఎస్డీఎఫ్ ద్వారా 10కోట్లు, ఈజీఎస్ కింద 14కోట్లు, ఎస్సీపి కింద 14కోట్లు మంజూరు అయ్యాయని అందులో లింగాల ఘనపూర్ మండలానికి ఎస్సీపి 2కోట్ల 75లక్షలు, ఈజీఎస్ 2కోట్ల 24లక్షలు, ఎస్డీఎఫ్ కోటి 60లక్షలు వచ్చాయని తెలిపారు. వీటితో పాటు జనగామ నుండి జీడికల్ వరకు బిటీ రోడ్డు నిర్మాణానికి 8కోట్లు మంజూరు అయ్యాయని ఆ పనులు కొనసాగుతున్నాయని త్వరలోనే పూర్తి అవుతాయాని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి లింగాల ఘనపూర్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని, దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు కొల్లూరి శివకుమార్ లింగాల గణపురం మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి,బిట్ల బాబు, వంగ నాగరాజు, బొల్లంపల్లి నాగేందర్, దూసరి గణపతి, గుగ్గిళ్ళ నరసయ్య, ఉపేందర్, లోకుంట్ల ప్రవీణ్,అనిల్, సంపత్, నరేష్, అబ్బాస్, రాజు తహసీల్దార్, పీఆర్ డీఈ, ఎంపిడివో, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగపూర్-విజయవాడ రహదారిపై బ్రిడ్జి ఎత్తు పెంచాలని రైతుల విజ్ఞప్తి




**నెక్కొండ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**
నాగపూర్ నుండి విజయవాడకు వేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై బ్రిడ్జిల ఎత్తు తక్కువగా ఉండటంపై వరంగల్ జిల్లా నెక్కొండ మండల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జిల ఎత్తును పెంచాలని వారు కోరగా, ఈ విషయంపై పరిశీలిస్తామని జాతీయ రహదారుల సంస్థ అధికారి శివశంకర్ హామీ ఇచ్చారు.మంగళవారం హైదరాబాదులోని జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో శివశంకర్‌ను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు, రైతుల ప్రతినిధులు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిల ఎత్తు కేవలం 14 అడుగులు మాత్రమే ఉందని తెలిపారు. ఇది వ్యవసాయ పనులకు అవసరమైన ట్రాక్టర్లు, పొక్లెయిన్‌లు వంటి భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుందని వివరించారు.ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని బ్రిడ్జిల ఎత్తును కనీసం 20 అడుగులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.వారి విజ్ఞప్తికి శివశంకర్ స్పందిస్తూ, ఈ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ హామీతో రైతులకు ఊరట లభించింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గటిక అజయ్ కుమార్, మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ అధ్యక్షులు గుంటుక సోమయ్య, మాజీ సర్పంచి మాదాసు రవి, మాజీ ఉప మండల పరిషత్ అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, మాజీ సర్పంచి బల్ల వెంకన్న, మాజీ నాగెల్లి శ్రీనివాస్, సొల్లేటి రవికుమార్, మల్లం కొండయ్య, ఎడ్ల లక్ష్మీనారాయణ, మాదాసు సదానందం, బోల్ల భూపాల్‌తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి**



**పాలకుర్తి ఆగస్టు 26 / ప్రజా జ్యోతి /:**
స్థానిక సమస్యలను పరిష్కరించాలని బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించాలని, గత అసమర్ధ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి అర్హులకు కేటాయించలేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులకు పంపిణీ చేయాలని తెలిపారు. మండ లం లోని ప్రతి గ్రామాల్లో సిసి రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం పారిశుధ్యం పరిశుభ్రత పై అధికారులు చొరవ చూపాలని అన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం,ఉన్న రైతులకు విధ్యుత్ సమస్యతో పడుతున్నారని ఎమ్మెల్యే సహకారంతో సమస్యను అధికారులకు పరిష్క రించాలని కోరారు. ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఆనంతరం బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు చింత సృజన్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, పులిగిల్ల ఉపేందర్, జిల్లా నాయకులు కడుదుల నిరంజన్, ప్రధాన కార్యదర్శులు, వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి, బూత్ అధ్యక్షులు బెల్లి సతీష్, బొందుగుల రాము, మారుజోడు శంకర్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# వెల్ది మోడల్ స్కూల్లో వన మహోత్సవం మరియు గణపతి మట్టి విగ్రహాలతయారీ



**రఘునాథపల్లి, ఆగస్టు 26 ( ప్రజాజ్యోతి):**
రఘునాథ్ పల్లి మండలం వెల్ది మోడల్ స్కూల్లో వనమహోత్సవం ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ మొక్కను నాటి ప్రారంభించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు రెడ్, ఎల్లో, గ్రీన్ మరియు బ్లూ హౌసెస్ గా విడిపోయి 100కు పైగా మొక్కలు పాఠశాల బయట మరియు లోపల నాటారు. వినాయక చవితి సందర్భంగా ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, వసంత మాధురి,తుమ్మ రవి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు సానబోయిన వాసుదేవ్ ఆధ్వర్యంలో పిల్లలు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఎకో ఫ్రెండ్లీ క్యాంపెన్లో భాగంలో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రమదేవి, శశి కుమారి, మల్లం శ్రీధర్, కట్ట రాజు, దారం శ్రీను, మోహన్ రావు, షహనా సుల్తానా, మాలతి, లలిత, సౌజన్య ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళ కార్యాలయం ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా సాయుధదళ కార్యాలయాన్ని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మొదటగా సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సాయిధ దళ కార్యాలయం పరిసరాలను,పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.అధికారులందరినిపిలిచివారునిర్వర్తిస్తున్నవిధులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కార్యాలయాలు మొత్తం కలియతిరిగి పరిశీలించారు.ఆయా కార్యాలయాలకు వెళ్ళి రికార్డులను పరిశీలించి, ఆయా కార్యాలయాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తిచేయాలని ఆదేశించారు.బిడి టీం కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో ఉన్న అత్యాధునిక పరికరాల గురించి,వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.బీడీ టీం సభ్యులు తమ విధులలో ఎల్లవేళలా అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు.మోటార్ ట్రాన్స్ ఫోర్ట్ కార్యాలయంను సందర్శించి అందులో పని చేసే అధికారులు,సిబ్బంది గురించి వివరాలు ఆరా తీశారు.జిల్లాకు కేటాయించిన వాహనాల గురించి,వాటి పనితీరుపై సమీక్ష చేశారు.సిబ్బ%శీ%ది ప్రతీఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే వారి వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ఈతనిఖీలోఅడిషనల్ఎస్పీసదానందం,ఆర్ఐలుని ్వామి,సంతోష్,వెంకటనారాయణ,తిరుపతి,ఆర్ ఎస్సైలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన పోరెడ్డి మల్లారెడ్డి



**లింగాల గణపురం, ఆగస్టు, 26 (ప్రజాజ్యోత:** మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప కామరాతి దేవాలయానికి విరాళం అందజేయాలని కోరిన వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పో రెడ్డి మల్లారెడ్డి 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు గుడి నిర్మాణానికి తమ వంతుగా విరాళం అందరికీ మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ గురించి వివరించిన అంగన్వాడి టీచర్ అంబాల విజయ.



**ఎల్కతుర్తి ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి వన్ సెంటర్లో వినాయక చవితి సందర్భంగా వేడుకలు నిర్వహించి టీచర్ విజయ మాట్లాడుతూ, భారతీయులకు అతి ముఖ్యమైన పండుగలలో వినాయక చవితి ఒకటిగా పూర్వకాలం నుండి వస్తున్నదని తెలియజేస్తూ పార్వతీ పరమేశ్వరులకు పుత్రుడు అయినటువంటి విఘ్నేశ్వరుని పుట్టినరోజును వినాయక చవితి అని అంటారని వినాయక చవితి రోజున మండపంలో ప్రతిష్ట చేసి నవరాత్రులు పూజా కార్యక్రమాలు వ్రత క్రతువులు భక్తిశ్రద్ధలతో చేసి పదవరోజు నిమజ్జనం చేస్తారని గణాధిపతి అయినటువంటి విఘ్నేశ్వర పూజ అన్ని దైవ పూజా కార్యక్రమంలో ప్రథమంగా చేయడం విధిగా ఉన్నదని విగ్నేశ్వరుడు విద్య బుద్ధి ప్రసాదిస్తాడని ఎటువంటి ఆపదలో ఉన్న రక్షిస్తాడని ఈ యొక్క వినాయక చతుర్ధి కార్యక్రమాన్ని చేయడం ఆనవాయితీగా వస్తున్నదని వినాయకుని నైవేద్యంగా ఉండ్రాళ్ళు కుడుములు తీపి పదార్థాలు పులిహోర పలు ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి భక్త శ్రద్దలతో పూజిస్తారని వినాయక విగ్రహాలను మట్టితో చేసినవే వాడాలని పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించకుండా ఉండేందుకు దోహదపడతాయని తెలియజేస్తూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబాల జమున,రూప,జ్యోతి,లావణ్య నవనీత,సుమలత, ఆయా,పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్**




**వాజేడు, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు, పేరూరు, మొరుమూరు గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్య సమస్యలతో వైద్యం కొరకు ఆసుపత్రిలో చేరి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థికంగా నష్టపోయినందుకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరైన లబ్ధిదారులకు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు పేరూరు గ్రామానికి చెందిన ఎస్.కె.నసీమ కు లక్ష 32 వేలు, చెరుకూరు గ్రామానికి చెందిన కాకర్లపూడి లావణ్య కు 60 వేలు, మొరుమూరు గ్రామానికి చెందిన బొడెబోయిన చంద్రశేఖర్ కు 37,500 లు, రాంపురం గ్రామానికి చెందిన ఇస్తారి కి 36 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సీఎం రిలీఫ్ అండ్ పేదలకు వరం అని, అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులకు ప్రతినెల ప్రతి మండలానికి సుమారు ఐదు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను కేటాయించడం జరుగుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చొరవతో లబ్ధిదారులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరైనా అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ బాబు, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి, చెన్నం శ్రీను, పసుల లక్ష్మణ్, చెన్నం శ్రీనివాస్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో దూకి వ్యక్తి గల్లంతు.

**కాళేశ్వరం ఆగస్ట్ 26,ప్రజా జ్యోతి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మండిగ బాపు (75)అనే వ్యక్తిమంగళవారం కాళేశ్వరం లోని అంతర్రాష్ట్ర వంతెన పైనుండి గోదావరీ నదిలో దూకిగల్లంతయిన సంఘటన చోటుచేసుకుంది. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తస్సర్ కాలనీకి చెందిన మండిగ బాపు మానసిక కారణాలవల్ల కాళేశ్వరం లోని అంతరాష్ట్ర వంతెన పై నుండి గోదావరి నదీ ప్రవాహంలో దూకడంతో గల్లంతయినట్లు తెలిపారు. నదీ ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గల్లంతయిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.





## మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**-బి వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత**



**వరంగల్ సిటీ, ఆగస్టు26 (ప్రజాజ్యోతి):** పవిత్రమైనది మట్టి వినాయక ప్రతిమ అని, మట్టి గణపతిని పూజిస్తే ప్రకృతి దేవుని దీవెనలు పుష్కలంగా ఉంటాయని వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత అన్నారు. శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బట్టల బజారులోని బాలానగర శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని సిఐ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు దోహద పడాలని సూచించారు. ప్రతీ నెల పౌర్ణమి వేళ అన్నప్రసాద వితరణ చేస్తూ అన్నార్తుల ఆకలి తీర్చడమే కాకుండా పర్యావరణ హిత మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేసిన వెంగమాంబ సేవాసమితి నిర్వాహకులను సీఐ సుజాత అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు దివ్వెల పూర్ణచందర్, అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ యాద శ్రీనివాస్, సభ్యులు శాంతి ప్రియ, పద్మ, పృధ్వీ కృష్ణ, జ్యోతి, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. .

## దివ్యాంగ విద్యార్థుల ఉచిత ఉపకరణముల మంజూరుకు మదింపు శిబిరం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్ ఆలింకో సంస్థ దివ్యాంగులైన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, వివిధ రకాలైన మానసిక శారీరక వైకల్యం కలిగినటువంటి 18 సంవత్సరాలలోపు విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను సమకూరుస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ కోరారు. జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జనగామ పట్టణంలోని హనుమకొండ రోడ్డులో ఉన్న ప్రెస్టన్ హైస్కూల్ లో వైద్య నిపుణులు అధికారుల సమక్షంలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహిస్తున్నందున ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్సులతో కుల ధ్రువీకరణ పత్రంతో మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్ యూడిఐడి కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావలసి ఉంటుందన్నారు.

ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులైన పిల్లలు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులతోపాటు రావాల్సిందిగా తెలిపారు. ఇతర వివరములకు విద్యాశాఖలోని ఐఈ కోఆర్డినేటర్ వి. నాగరాజు సెల్ ఫోన్ నెంబర్ 9491533047 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.

## ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

**చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి.**



**చెన్నారావుపేట ఆగస్టు 26( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలోని స్థానిక రైతు వేదికలో ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ నేరాలు అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కరచారి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒసేయ్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ: ముఖ్యంగా ఇప్పుడున్న ప్రస్తుత కాలంలో ప్రతిఒక్కరు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలి. యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారు. మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువయ్యాయి. తమ కుటుంబ సభ్యులలో ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికిపోయాడు అని కాబట్టి వెంటనే ఎక్కువమొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే అవదిలేస్తమని బయభ్రాంతులకు గురిచేస్తే నేరుగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమని తాము కాపాడుకోవచ్చు, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలి. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్ ని. గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాలెట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కీమ్స్,సబ్సిడీ, గ్రీవెన్స్ రిడ్రస్స్, ఆర్. బి – ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. తిలక్, ఏ.ఇ.ఓ. శశి కుమార్, పోలీస్ అధికారులు రామ కృష్ణ, యాకయ్య, క్రాంతి , సాయి కృష్ణ, స్వయం సహాయక సంఘం కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీలత, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, లక్ష్మణ్ స్థానిక స్వయం సహాయక సంఘాల వి. ఓ. అధ్యక్షులు భాగ్య లక్ష్మీ, పరికి నాగమణి, రహిమున్నిస బేగం, సి.ఏ.లు శ్యామ్, శరత్ బాబు, మంజుల తో పాటు మహిళలు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ సిటీ, ఆగష్టు26(ప్రజాజ్యోతి)::**వినాయక చవితి పర్వదినం ను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి నగరప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ గణనాధుని ఆశీస్సులతో మనం తలపెట్టే ప్రతి కార్యం విజయంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. వినాయక చవితి పండుగను ప్రజలంతా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మరు

**బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్**



**టేకుమట్ల ఆగస్టు 26 ప్రజాజ్యోతి న్యూస్:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రజలకు చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలను కలవకుండా రాత్రి పూట పాద యాత్రలు ఎందుకు చేస్తున్నారని అన్నారు.గల్లీ నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ ను విమర్శించే స్థాయి నీదికాదన్నారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఒక గజినీ..అని,ఆయనను ఎవరైనా ఈ రాష్ట్రంలో గుర్తు పడతారా అని ఎద్దేవా చేశారు.వార్డు మెంబర్గా కూడా గెలిచారా అని నిలదీశారు.తెలంగాణలో ఓటు చోరీ జరిగితే..కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లను కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు.ప్రజల ఓట్లతో మహేష్ కుమార్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక,తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. ఓటు చోరీ జరిగిందని ప్రజలను మహేష్ కుమార్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెండింగ్ లో ఉన్న భూభారతి

**దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)సంధ్యారాణి**



**రాయపర్తి ఆగస్టు 26 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ రికార్డులను పరిశీలించారు, పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవిన్యూ పరంగా రైతుల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక క్రికెట్ క్లబ్ కమిటి ఆధ్వర్యం లో గణపతి నవరాత్రులకు సర్వం సిద్ధం



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 26:**గణపురం మండలం ధర్మారావుపేట గ్రామం ఉమామహేశ్వర గుడి లొ గణపతి నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేసిన వినాయక క్రికెట్ క్లబ్ సభ్యులు.గ్రామం లో అందరు ఆరోగ్యం గా, పాడి పంటలతో అందరి విఘ్నాలను తొలగించి చల్లగా చూడాలని విగ్నేశ్వరుడిని కోరారు నవరాత్రులలో అన్నదానం, సంస్కృతిక కార్యక్రమాలు ఎప్పటిలాగే కనసాగిస్తామనీ వినాయక క్రికెట్ క్లబ్ సభ్యులు తెలిపారు.

## పర్యావరణహిత మట్టి వినాయకుల పంపిణీ



**హసన్ పర్తి, ఆగస్టు-26(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి ఛత్రపతి కాలనీ బీజేపీ కార్యాలయంలో పర్యావరణహిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైల్వే బోర్డు సభ్యులు తాళ్ళ శ్యామ్, మండల అధ్యక్షులు మారం తిరుపతి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, మట్టెడ సుమన్, కందుకూరి శ్రీకాంత్, ఇమ్మడి కరుణాకర్, కుంబర్కర్ సాయి తదితరులు పాల్గొని మట్టి వినాయకుల ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేశారు.

## టి ఎల్ ఎం మేళ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 26:**మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో ఎంఈఓ కోడెపాక రఘుపతి టి ఎల్ ఎం మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ టి ఎల్ ఎం ఉపయోగించడం వల్ల బోధన సులభతరమై విద్యార్థులు త్వరగా నేర్చుకోవడానికి దోహదపడుతుందని అన్నారు విద్యార్థులకు బోధన అందించడంలో సృజనాత్మకతను చూపాలని ఈ సందర్భంగా సూచించారు.పాఠశాల ఇన్చార్జి రాజమౌళి సుజాత నీలిమ రెడ్డి శంకర్ సరళ దేవి వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**



**టేకుమట్ల ఆగస్టు 26 ప్రజాజ్యోతి న్యూస్:**తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలకు మరియు దుర్గామాతమండపాలకుఉచితవిద్యుత్ ఇవ్వడానికిఅంగీకరించినతెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మరియు పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకొని మండపాలు ఏర్పాటు చేసుకోవాలని నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## కస్తూర్బా కళాశాలను ఆకస్మికంగా తనిఖీ



**టేకుమట్ల ఆగస్టు 26 ప్రజాజ్యోతి న్యూస్:**మండల కేంద్రంలోని కస్తూర్బా కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన టేకుమట్ల మండల ఎంపీడీవో అనిత,ఎంపీఓ సురేష్, ఎస్సై దాసరి సుధాకర్. పిల్లలతోసామూహికంగా భోజనంచేశారు. ప్రిన్సిపాల్ తో ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను తీసుకొచ్చి వంటలు వండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పిల్లలు ఉపాధ్యాయులు ఇతర ఉద్యోగస్తులు,వంటవారితో సమావేశమై కళాశాలలోని వివిధ అంశాలపై తగు సూచనలు చేశారు.

# పరకాల ఇందిరా మహిళ డైరీ

**మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతోనే డైరీ ఏర్పాటుకు కృషి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**






**హన్మకొండ జిల్లా ప్రజా జ్యోతి , ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) :** మంగళవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని బాలవికాస కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పరకాల ఇందిరా మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యంతో దామెర లో నూతనంగా ఏర్పాటు చేయనున్న పరకాల ఇందిరా మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ డైరీ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు, పాలు ఉత్పత్తి రంగంలో స్థిరమైన ఆదాయం లభిస్తుంది అని,గ్రామీణ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా,స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని తెలిపారు. మహిళలు సాధించలేనిది ఏమీ లేదని, మహిళలలో కమిట్మెంట్ ఉంటుందన్నారు. మనం ఏర్పాటు చేయనున్న డైరీ కి ప్రభుత్వ సహాయం ఉందని, మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతోనే డైరీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. మహిళల పెట్టుబడి, ధైర్యం, నీతి, నిజాయితీ, నిబద్ధత అని ఉంటే ఏదైనా సాధ్యమన్నారు. ముల్కనూరు మహిళా సమాఖ్య డైరీ నిర్వహణలో ప్రవీణ్ రెడ్డి, జీఎం భాస్కర్ రెడ్డి సహకారంతో ముందుకెళ్లాం అన్నారు. రాష్ట్ర, దేశ ఆర్థిక స్థితిని నిర్దేశించే స్థాయిలో డ్వాక్రా గ్రూపులు ఉందన్నారు. లాదెళ్ల, సంగెంలో ఏర్పాటు చేయనున్న మహిళా శిక్షణ కేంద్రాలు మహిళల ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తాయన్నారు. అనంతరం ట్రైనింగ్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్






**వెంకటాపురం,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** ఆదివాసి గ్రామాలలో అడవి బిడ్డలకు వైద్యం అందించాలన్న సంకల్పంతో వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోగల పెంకవాగు,కలిపాక గ్రామాలలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు.మంగళవారం పెంకవాగు కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుకు డాక్టర్ భాస్కర్ హాజరై రెండుగ్రామాల ప్రజలకు వైద్యం అందించారు.రోగులను పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.అనంతరం వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్రామస్తులతో మాట్లాడారు.మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలని ఇంటి చుట్టుపక్కల మురుగునీటి నిల్వలు ఉంటే శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు.ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తుండడం వల్ల విష జ్వరాలు చాలా మందికి వస్తున్నాయని,స్వచ్ఛమైన కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని,పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు,వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్,యానిమేటర్స్ ప్రశాంత్,నరేష్,పద్మ,ఉషా,రమాదేవి,స్వరూప,సుజల,ఆశా వర్కర్,రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ,ఆగస్టు 26, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామంలోబీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు జలగం బచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఊశ్లేంగల సుధాకర్, పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి, గద్దం నర్సయ్య, గద్దం సమ్మయ్య, ఎండీ రంజాన్, మరిపట్ల నర్సయ్య, గద్దం సునీల్, బొంద్యాలు,తదితరులు పాల్గొన్నారు.

## లోన్ మంజూరులో బ్యాంక్ అధికారుల చేతివాటం

**- బాధితురాలికి తెలియకుండానే డబ్బులు జమ**

**- వేరే ఖాతాకు నగదు బదిలీ**

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో జరిగిన వైనం**

**. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**మహాముత్తారం,ఆగస్టు 26.** ప్రజాజ్యోతిఃబాధితురాలికి తెలియకుండానే డబ్బులు జమ వేరే ఖాతాకు నగదు బదిలీ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మండలంలోని సింగంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చంద్రక్క మండల కేంద్రములోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ చేసినదానికి 1,48,000 ం ా ఎ ా య ు ల ు మోసపోయింది.చంద్రక్క ఖాతాకు సెప్టెంబర్ 2023వ సంవత్సరంలో లోన్ సాంక్షన్ అయింది.డబ్బులు జమైన విషయం చంద్రక్కకు తెలియదు.తనకు తెలియకుండా 2023 డిసెంబర్ 30న బ్యాంకు మేనేజర్ తన దగ్గర వ్యక్తి అయిన మధ్యవర్తికి ఒక లక్ష 48 వేల రూపాయలు ట్రాన్స్ఫర్ చేశాడు.జులై 22 2025 తేదీన చంద్రక్క రైతుబంధు డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లగా తన ఖాతాలో 1 లక్ష 48 వేల రూపాయలు జమ అయ్యాయని మళ్లీ అవి బ్యాంకు మేనేజర్ వేరే వ్యక్తికి ట్రాన్స్ఫర్ చేశాడని తెలిసింది. అయ్యో నాకేం తెలియదని చంద్రక్క లబోదిబోమని మొత్తుకుంది.చంద్రక్క అకౌంట్లో డబ్బులు జమ అయినా కారణంగా ఆమె రెన్యువల్ చేసి వడ్డీ కట్టాలని జులై 23, 2025న బ్యాంకు మేనేజర్ చంద్ర అక్కను ఆశ్రయించారు. బ్యాంకు మేనేజర్ ఆమెపై వడ్డీ కట్టాలని ఒత్తిడి చేయగా నాకు అందులో ఒక రూపాయి కూడా తెలియదని ఆమె మేనేజర్ తో వాదించింది.అనంతరం బ్యాంకు మేనేజరే ఆడబ్బులకు ఆగస్టు 2025లో వడ్డీ కట్టుకున్నాడని తెలిపింది. ఈమధ్య బ్యాంకు మేనేజర్ ట్రాన్స్ఫర్ అవుతున్నాడు అన్న విషయం తెలుసుకున్న చంద్రక్క విలేకరులను ఆశ్రయించింది.తనకు తెలియకుండా మధ్యవర్తుల ద్వారా బ్యాంకు మేనేజర్ తనను మోసం చేసిన విషయాన్ని క్లుప్తంగా వివరించింది.దొంగతనాన బినామీ పేర్లతో వేల కోట్ల ప్రభుత్వ సొమ్ముకు గండి కొడుతున్న సదరు బ్యాంకు మేనేజర్ పై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని ప్రభుత్వ సంపాదన కాపాడాలని బాధితురాలు కోరుతుంది.



## విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం అదనపు కలెక్టర్ (ఎల్.బి) పింకేష్ కుమార్ తో కలిసి ఐడిఓసి సమావేశ మందిరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు ద్వారా ప్రతి విద్యార్థి ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం, ప్రాణ సూచికలు నమోదు చేయుటకు ఇది ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా జిల్లా పరిధిలోని హాస్టళ్లలో, ప్రభుత్వ నివాస పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. ఈ యొక్క విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు ప్రతి విద్యార్థికి తప్పకుండ ఉండాలని ఇందుకు అధికారులు సరిఅయిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కె. మల్లిఖార్జునరావు, ప్రోగ్రాం అధికారులు, జిల్లా ఆరోగ్య శాఖాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ స్కూల్ హెచ్ఎంలు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోబెల్ మోడల్ హైస్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 26ః** గణపురం మండల కేంద్రం లోని ప్రొబేల్ మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల మట్టి వినాయకులను తయారుచేసి పాఠశాల ఆవరణలో ఊరేగింపు డప్పు చప్పుళ్ళు కోలాటాలు తో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ మట్టి వినాయకులు తయారు చేయడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అనే విషయం గురించి పిల్లలకు చెప్పడం జరిగింది అదేవిధంగా మట్టి వినాయకులు మానవాలికి ఎంతో ఉపయోగం రంగురంగుల వినాయకులతో పర్యావరణం కలుషితం అయ్యే అవకాశం ఉంది కావున వాతావరణాన్ని కలుషితం చేయకుండా కాపాడుకోవాలని అది మన దేశ ప్రజల మీద ఉందని చెప్పారు





అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ ఎల్ యాదగిరి మాట్లాడుతూ వినాయకుని పుట్టినరోజు అయిన భాద్రపద మాస శుక్ల పక్ష చతుర్థి నాడు అదేవిధంగా వినాయకుడు లోక గణనాయకుడు అని ఇదే రోజున వెలిశారు కావున వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు అని చెప్పారు అలాగే వినాయక చవితి నాడు 21 రకాల పత్రాలతో పూజ నిర్వహించడం విశేషం ప్రతి తెలుగు ఇంటి ఆవరణలో ఉండ్రాళ్ళు వెంకన్న అడుగులు వేసుకోవడం ఆనవాయితీ అని ఉపన్యాసించారు అదేవిధంగా పాఠశాల కరస్పాండ్ పి శివ శంకర్ డైరెక్టర్ జగన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి.

**ఎంజీఎం హై స్కూల్ కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్.**

**గణపురంప్రజాజ్యోతి ఆగస్టు 26ః** భాద్రపద మాసం శుక్లపక్షం చతుర్థి నాడు జరుపుకునే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంజీఎం హైస్కూల్ చెల్పూర్ యందు విద్యార్థిని ,విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా సుమారు 183 మట్టి గణనాధులను ప్రతిష్టించి పూజించే విధంగా మట్టి విగ్రహాలను తయారు చేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ధనిక పేద తేడా లేకుండా అందరికీ దైవాన్ని అందుబాటులోకి తేవడానికి ప్రకృతి సిద్ధంగా లభించే మట్టిని సేకరించి వినాయక విగ్రహాలను




తయారు చేయడం ద్వారా విద్యార్థుల్లో పాజిటివ్ ఎనర్జీ వస్తుందని మంచి ఫలితాలు లభిస్తాయని పంచభూతాలు వాటి అధిష్టాన దేవతలను కొలవడం గొప్ప విషయం అని భావిస్తూ అంతే కాకుండా వినాయక విగ్రహాలను చివరి రోజు నీళ్లలో కలపడం ద్వారా భూతత్వంలో విలీనం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతి లో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టదారు పాసుబుక్కులు ఇవ్వాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**

**పాలకుర్తి ఆగస్టు 26/ ప్రజా జ్యోతి/** భూ భారతి సదస్సులలో ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు..మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రైతు సంఘం అధ్యక్షులు బచ్చు శ్రీలత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాపర్తి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. భూభారత్లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసు బుక్కులు ఇప్పించాలని తెలిపారు.సాగులో ఉన్న భూములన్నిటికి తక్షణమే ఫీల్డ్ సర్వే పూర్తి చేసి పాస్ పుస్తకాలు జారీ చేయాలని, భూ భారతి లలో దరఖాస్తు చేసుకున్న 21,018 మంది రైతులకు వెంటనే ప్రాసెస్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు.రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని,తహసిల్దార్ కార్యాలయం లో దళారి వ్యవస్థను అరికట్టి రైతుల సమస్య పరిష్కరించకపోతే, రైతులతో ఉద్యమాల తో కలెక్టర్, ప్రజా భవన్ ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇంద్రారెడ్డి, నాగరాజు, ప్రశాంత్, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరుప్పులలో పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**దేవరుప్పుల ఆగస్ట్ 26, (ప్రజాజ్యోతి):-** దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు, అప్పిరెడ్డిపల్లి, కోల్కొండ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.



# తరిగొప్పుల మండలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విస్తృత పర్యటన

**-ఫర్టిలైజర్ షాప్, కేజీవీబీ, జడ్పీ హై స్కూల్, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అమ్మకాలు పూర్తి అయ్యేంత వరకు ఫర్టిలైజర్ షాప్ యజమానులు సరిపడా సిబ్బంది ని పెట్టుకొని రైతులకు ఇబ్బంది కలిగించ వద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం తరిగొప్పుల మండలంలో కలెక్టర్ విస్తృత తనిఖీలు, పరిశీలనలు జరిపారు ముందుగా ఆగ్రోస్ సేవ కేంద్రాన్ని, పలు ఫర్టిలైజర్ షాప్ లను కలెక్టర్ సందర్శించి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి ఎంత మందికి ఎన్ని బస్తాలు అమ్మారు అని ఆయా రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్నాయి తదితర వివరాలను చెక్ చేసారు. ఎక్కువ క్రౌడ్ కాకుండా షాప్ యజమానులు సరిపడా సిబ్బంది ని పెట్టుకొని యూరియా అమ్మకాలు త్వరగా అయ్యేలా చూసుకోవాలన్నారు. రైతులను ఎక్కువసేపు వెయిటింగ్ చేపించకూడదన్నారు. అనంతరం కేజీవీబీ కి వెళ్లి మధ్యాహ్న భోజన తయారీకి వాడుతున్న వంట సరుకులను, పప్పు ధాన్యాలను, కూరగాయలను పరిశీలించి వంటకి వాడే ప్రతీ వస్తువు తాజాగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల దగ్గరికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఇసుక, మొరం సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ లు ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టుకొని ఇసుక, మొరం, కంకర ఇతరత్ర



సామాగ్రి నిర్ణీత ధర లకే లబ్ధిదారులకు చేరేలా తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. చివరగా జడ్పీ హై స్కూల్ కి వెళ్లి ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి చదువు ఎలా సాగుతుంది అని, ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు, కష్టంగా ఉన్న సబ్జెక్ట్ లు చదువుతున్నారా లేదా అని అడిగి పదవ తరగతి పరీక్ష లు చాలా ముఖ్యమని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షలు పూర్తి అయ్యేవరకు ప్రతీ రోజూ సమయం వృధా కాకుండా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు ఫుల్లు. బస్సులు నీళ్లు అన్నట్టుగా ఉంది

**ఇక్కడ పరిస్థితి ఇది హుస్నాబాద్ నియోజకవర్గం**





**ఎల్కతుర్తి ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి బస్టాండ్. ఇక్కడ వందల నుండి వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు. ఇటు కరీంనగర్ సిద్దిపేట హనుమకొండ. మూడు మార్గాల గుండా ఉన్న ఎల్కతుర్తి జంక్షన్ బస్టాండ్. ఇక్కడి నుండి వేల సంఖ్యలో ప్రయాణికులు రోజు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు ఉదయం 9 గంటల ప్రాంతంలో ప్రయాణికులు రద్దీ ఎక్కువగా ఉంటుంది మరియు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది ఎల్కతుర్తి బస్టాండ్ నుండి హనుమకొండ కు వెళ్ళటకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఇప్పుడు మీరు చూస్తున్నారు విద్యార్థులు బస్సు కోసం గంటన్నర నుండి బస్టాండ్ ఆవరణలో వేచి చూస్తూ ఉన్నారు ఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ ముందు బస్సులు ఆగకపోవడంతో విద్యార్థులు బస్టాండ్ కు వచ్చి వేచి చూడాల్సి వస్తుంది . విద్యార్థుల కోసం మరికొన్ని బస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రయాణికులు కోరుచున్నారు.

# రావయ్యా.. గణపయ్యా..

**వరంగల్:** ఆది దేవుడు... సర్వ విఘ్నాలను తొలగించే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి భక్తులు ఏర్పాట్లు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా గణేష్ ఉత్సవాల సందడి మొదలైంది. తొలిపూజలు అందుకునే గణపయ్యను కొలువుదీర్చేలా సర్వాంగ సుందరంగా మండపాలను సిద్ధం చేశారు. పట్టణాల నుంచి పల్లెల వరకు.. చౌరస్తాల నుంచి గల్లీల వరకు తొమ్మిది రోజుల పాటు వినాయక సంబురాలతో భక్తులు తన్మయత్వం చెందనున్నారు. బుధవారం ప్రారంభమయ్యే వినాయక సందడికి పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ముందుకు రావడంతో ఆశావహుల సహకారంతో మరింత జోరుగా, ఉత్సాహంగా యువకులు వేడుకలు జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. నిర్వాహకులు ఉత్సవాల కోసం ఖరీదైన మండపాలు, భారీ విగ్రహాలను ప్రతిష్టించడానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. విఘ్నాలు తొలగించే వాడిగా ఏ పని మొదలు పెట్టినా విఘ్నేశ్వరుని ధ్యానించడంతోనే మొదలయ్యే సంప్రదాయం భూలోకంలోనే కాదు.. దేవలోకంలోనూ ఉంది. వేదాలకు అది స్వరూపమైన ఓంకార రూపమే గణపతిగా భావిస్తారు. పంచభూతాలకు సంకేతంగా వినాయకుడు పూజలు అందుకుంటాడు. దక్షిణాయానంలో తొలి పండుగగా వినాయక చవితిని అన్ని కులాలు, ఉత్సవాలు జరుపుకుంటారు. జిల్లా వ్యాప్తంగా లంబోధరుడికి స్వాగతం పలకడానికి, ఘనంగా ఉత్సవాలు నిర్వహించడానికి బొజ్జ గణపయ్య ఖర్చు భారీగానే ఉంది. జిల్లాలో దాదాపు ఐదు వేల భారీ విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఇందుకోసం రూ.10 కోట్ల పైగానే నిర్వాహకులు ఖర్చు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడల్లోనే 3 వేల విగ్రహాల వరకు ప్రతిష్టిస్తే, ప్రతి గ్రామంలో ఐదు నుంచి పది వరకు ప్రతిష్టిస్తారు. విగ్రహాల కోసం సంఘాలు రూ.45వేల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. మండపాల కోసం అదనపు ఖర్చు కూడా ఉంటుంది. మహారాష్ట్ర, నాందేడ్‌తో పాటు హైదరాబాద్, ప్రాంతాల నుంచి విగ్రహాలను తీసుకవస్తున్నారు. మట్టి విగ్రహాలను కూడా ఏర్పాటుకు పూనుకున్నారు. ఈసారి 10 శాతం వరకు ధరలు కూడా పెరిగాయి. ఇళ్లలో పూజలు నిర్వహించుకోవడానికి చిన్న విగ్రహాల అమ్మకాలు కూడా మార్కెట్‌లో మొదలయ్యాయి. వివిధ ఆకృతుల్లో ఉండే చిన్న విగ్రహాలు రూ.300 నుంచి రూ.2 వేల వరకు ధర పలుకుతున్నాయి. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

**ప్రతి పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని, ప్రతి పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, స్టూడెంట్ డైరీ నిర్వహించాలని, కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యేవిధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యం లో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా వ్యక్తిత్వం రూపొందించుకుంటు, వినయ విధేయలతో సేవా గుణం అలవర్చుకుంటు విద్యతో పాటు క్రీడలు లో పాల్గొనేలా చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విజేత గా నిలవాలన్నారు. దిక్సూచి క్రింద 8 అంశాలని ప్రణాళిక బద్ధంగా చేపట్టి విద్యార్థి వికాసానికి దోహదపడాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థికి ఏది మంచో ఏది చెడో తెలియాలని, ఎదుటివారితో అవగాహనతో మాట్లాడేలా కృషి చేయాలన్నారు. సమాజంలో మహిళలు, వృద్ధులు, పేద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, బాధ్యతలు అప్పగిస్తూ ఏపనైనా అవలీలగా చేసేలా ఉత్తమ విద్యార్థులుగా మలచాలన్నారు. ప్రతి విద్యార్థి చైతన్య దీప్తి కావాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే విధంగా ఆత్మ ధైర్యం నింపాలన్నారు. క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాధలు వివరిస్తూ, నిరంతర కార్యకలాపాలకు కార్యాచరణ రూపొందించుకోవలన్నారు. లీడర్ షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్ర వేత్తలు, ఇంజనీరు లుగా అవ్వాలంటే ఏమి చదవాలో, ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాధలను తెలియజేస్తూ, విద్యార్థులు ఆయా రూపంలో ఫోటో కు తీయించి ఎదురుగా ఏర్పాటు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదల పెరుగుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు. అంతకు ముందు జిల్లాను ఎన్ఏఎస్ లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారులు చంద్ర భాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియా బేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు పింఛన్ కిట్ల పంపిణి

**అర్హులకు సరైన సమయం లో సులువుగా పెన్షన్**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :** అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం సెట్లు 167 జిల్లాకు మంజూరయ్యాయని, ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు.లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో వసంత, ఏపిడి నూరోద్దీన్, డిపిఎం పెన్షన్స్ ఏ. సతీష్ ,గిరిబాబు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ , పోస్టల్ డిపార్ట్మెంట్ ఏఎస్ పి కృష్ణ , నవీన్ , సి హెచ్. భాస్కర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు.